

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ యాదాద్రి సూర్యాపేట

గురువారం 24, ఏప్రిల్ 2025 పేజీలు - 8


## ఉగ్రదాడి హేయమైన చర్య

### శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



*నల్గొండ జిల్లా బ్యూరో*

ఉగ్రవాదం సమాజం మనుగడకు పెను సవాలు విసురుతున్నది. జమ్ము కాశ్మీర్‌లోని పహెల్ గాంలో జరిగిన ఉగ్రదాడిని ప్రజాస్వామ్య వాదులంతా ఖండించాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో హింసను ఏ విధంగానూ సహించరాదు. భూతల స్వర్గంగా పిలువబడే కాశ్మీర్‌లో రక్తపు టేరులు పారించిన మూకల మీద కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఉందన్నారు. ఉగ్రవాదాన్ని ఉక్కుపాదంతో అణచవేయ వలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## మంత్రిని కలిసిన గురుకుల భవన యాజమాన్య సంఘం ప్రతినిధులు



మోత్కూర్, మేజర్‌న్యూస్ : గురుకుల భవన యాజమాన్య రాష్ట్ర అసోసియేషన్ ఆధ్వర్యంలో బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను బుధవారం కలిసి వినతి పత్రం

మిగతా 2లో

# భూధార్ కార్డుతో భూ సమస్యల పరిష్కారానికి కృషి

### భూమి హక్కుల భద్రత,భూ సమస్యల సత్వర పరిష్కారానికి భూ భారతి చట్టం ఏర్పాటు

### రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి







నూతనకల్, మేజర్‌న్యూస్ : ప్రతి రైతుకు తనకున్న భూమి వివరాలతో పాటు సరిహద్దులు సర్వే హద్దులను ఏర్పాటు చేసి ప్రతి రైతుకు భూధార్ కార్డును ఏర్పాటు చేయడమే భూ భారతి చట్టం ప్రత్యేక లక్షణం అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ప్రజా పాలన, ప్రగతి బాట, భూభారతి చట్టం రైతుల చుట్టం కార్యక్రమం లో భాగంగా బుధవారం మండల కేంద్రంలో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అధ్యక్షతన భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన రైతు అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ధరణి పేరుతో భూదందాలకు, భూ అక్రమాలకు పాల్పడిన బారాస ప్రభుత్వ అవినీతిని అరికట్టేందుకు రైతుల ఆపదలను కాపాడటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు శ్రేయస్సు కోసం ఏర్పాటుచేసిన భూ భారతి చట్టం ద్వారా అన్ని రకాల భూ సమస్యలు పరిష్కా రం అవుతాయని తెలిపారు. కొనుగోలు, దానం, తనక, బదిలీ బాగాల పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్ర మిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులో మా ర్పులు చేసి పట్టాదారు పాస్ పుస్తకాలు అందజేస్తారని తెలి పారు. వారసత్వంగా వచ్చిన భూములతో పాటు సాదా బైనామాల క్రమబద్ధీకరణ, రిజిస్ట్రేషన్ నూటివేషన్లలో, రికార్డులలో తప్పుల సవరణ భూభారతి ద్వారా సరిచేయ బడతాయని పేర్కొన్నారు. మండలంలోని జెన్నారెడ్డి కుటుంబ సభ్యుల ఆధీనంలో ఉన్న సుమారు 1600 ఎక రాల సీలింగ్ భూములను సాగు చేస్తున్న రైతుల పేరు మీద పట్టాలందేలా ముఖ్యమంత్రితో సవరణ చట్టం చేసి పాసు పుస్తకాల అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ప్రతి గ్రామంలో ఎమ్మార్వో స్థాయి అధికారుల అధ్యక్షతన రెవె న్యూ సదస్సులు ఏర్పాటు చేసి ఆ గ్రామానికి సంబంధించిన అన్ని భూ సమస్యలను అక్కడే పరిష్కరిస్తామని దరఖాస్తు పత్రాలు సైతం ప్రభుత్వ అధికారులే అందజేస్తారని పైసా ఖర్చు లేకుండా రైతులు తమ భూమిని పట్టా చేసుకొని ఎన్నో తరాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు.రైతుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న ప్రభుత్వంపై భరాసా నాయకులు చేస్తున్న కుట్రలను రైతులు తిప్పి కొట్టాలని సూచించారు. ఎమ్మెల్యే మందుల సామేల్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటు సభ్యుడు చామల కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, అదనపు కలెక్టర్ రాం బాబు, జిల్లా ఎస్పీ నరసింహ, తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి, పిఎసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ వెంకన్న, తుంగతుర్తి టిఎస్‌సిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు, మండల పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ వేణుగోపాల రావు, డి.ఎస్.పి పార్థసారథి, తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల భూ కష్టాలు తీర్చడం కోసమే భూ భారతి చట్టం

### నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



చిట్యాల, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన “భూ భారతి” చట్టంపై అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం చిట్యాల పట్టణ కేంద్రంలోని తహసీల్దార్ కార్యక్రమం ముందు నిర్వహించిన మండల స్థాయి సదస్సులో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, నల్గొండ ఆర్డీవో అశోక్ రెడ్డి ముఖ్య అతిథిలుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన భూభారతి చట్టం తెలంగాణ ప్రాంతం లోని పలు భూ సమస్యలను, గతంలో సాదా బైనామాలపై ఉన్న సమస్యలను భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. రైతులకు, భూములకు సంబంధిత సమస్యలు ఉన్నప్పుడు సీసీఎల్ఐకి వెళ్లకుండా ఉండడానికి నలగొండ జిల్లా కలెక్టర్ ద్వారా సలహాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చామని, దొంగ పట్టాలు, భూ అక్రమనలు లేకుండా ఉండడానికి భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రైతులకు సహాయం చేయడం కోసం ప్రభుత్వ అధికారులు, బ్యాంకులు, రెవెన్యూ, ల్యాండ్ రిజిస్ట్రేషన్, సర్వేయర్ వంటి ఏజెన్సీల ద్వారా రైతులకు తొందరగా న్యాయం జరిగే విధంగా ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి వ్యక్తికి ఆధార్ కార్డు ఉన్నట్లుగా ప్రతి పట్టాదారు భూమికి భూదార్ కార్డును త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతుందని అన్నారు. చిన్న చిన్న భూపట్టాదారుల యొక్క భూమిని సులభంగా నాలా పర్మిషన్ వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ కృష్ణ నాయక్ చిట్యాల మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నర్రా వినోదా మోహన్ రెడ్డి వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో పై డిప్యూటీ సీఈఓ విచారణ

మర్రిగూడ, మేజర్‌న్యూస్ : కల్లూరు సత్యనారాయణ సామజిక కార్యకర్త మర్రిగూడ ఎంపీడీవో మునయ్య మీద పిర్యాదు పై జిల్లా కలెక్టర్ విచారణకు ఆదేశించారు. వారి ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ డిప్యూటీ సిఇఓ మర్రిగూడ మండల కార్యాలయంలో ఉదయం 11 గంటలకు విచారణ చేపట్టారు. ఈ విచారణలో నిబంధనలకు విరుద్ధంగా సెలవులు మంజూరి చేసినట్లు వీటికి వివరణ అడగటం జరిగింది, ఉపాధి హామీ సిబ్బంది మండల కార్యాలయం సిబ్బంది పై మానసిక వేధింపులు గురించి వివరాలు తీసుకున్నారు, పత్రికలలో ప్రచురితమైన వార్త లకు సందించిన రిజైందర్ ఎందుకు పంపలేదని ఎంపీడీవో అడగటం జరిగింది. పాతపనులకు కొత్త బిల్లులు మంజూరికి సంబందించిన రికార్డులు పరిశీలించి వీటికి వర్క్ ఫైల్ ఎందుకు నిర్వహించలేదని ఇసి వివేక్ మీద అగ్రహారం వ్యక్తం చేసినారు. ప్రతి చిన్న విషయానికి పోలీస్ స్టేషన్ కు వెళ్లడం మంచిది కాదని పత్రిక విలేకరులతో ఘర్షణ వాతావరణం మంచిది కాదని ఆయనకు సూచించారు. ఉపాధి హామీ రిజిస్టర్ పై ఆరా తీయడం జరిగింది. పిర్యాదు చేసిన విషయాల మీద రికార్డులు తనిఖీ చేశారు. పాత పనులకు కొత్త బిల్లులు చేసిన పనిని తనిఖీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పూర్తి నివేదికను పై అధికారులకు పంపిస్తామని తెలిపారు.



సూర్య



# నేడు తెలంగాణ భూ భారతి చట్టం –2025" అవగాహన సదస్సు

## తహసీల్దార్ ఎం.నరేందర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన తెలంగాణ భూ భారతి చట్టం –2025" పై గురువారం మండల కేంద్రంలోని చండూరు రోడ్‌లో గల మణి గార్డెన్ అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మునుగోడు తహసీల్దార్ ఏమ్.నరేందర్ బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇట్టి సదస్సుకు మండలంలోని అధికారులు, అనధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు ఉదయం 9:00 గంటలకు అధిక సంఖ్యలో హాజరు కాగలరు అని కోరారు.

ప్రతి గర్భిణి స్త్రీ పోషక విలువలు కలిగిన ఆహారంతో

# ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలి

## సిడిపిఓ లావణ్య కుమారి



మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రతి గర్భిణి స్త్రీ పోషక విలువలు కలిగిన ఆహారంతో ఆరోగ్యవంతమైన బిడ్డకు జన్మనివ్వాలనీ సిడిపిఓ లావణ్య కుమారి అన్నారు. బుదవారం మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ ఆవరణలో 8 అంగన్వాడి కేంద్రాలు కలిపి పోషణ పక్షంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు.ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి టీ.శాంత కుమారితో కలిసి గర్భిణీ స్త్రీలకు శ్రీమంతాలు, పిల్లలకు అన్నప్రసాలు, అక్షరాభ్యాసాలు, నిర్వహించారు. గర్భిణి స్త్రీలకు శ్రీమంతాలకు యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ తల్లి పాల్వాయి వినోద ప్రోత్సాహకం అందించినారు. గర్భిణి స్త్రీలకు ప్రోత్సాహకం అందించిన పాల్వాయి వినోద్ అని ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎసిడీపిఓ దేప వెంకటమ్మ, సూపర్ వైజర్ మేడబోయిన శివేష, హెల్త్ సూపర్ వైజర్, ఏఎన్ఎం, అంగన్ వాడీ టీవర్లు, అశ వర్కర్, తల్లులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి

# మీనాక్షి నటరాజన్‌ని మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం గాంధీ భవన్‌లో బుదవారం తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జి మీనాక్షి నటరాజన్‌ని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీనాక్షి నటరాజన్‌ని మర్యాదపూర్వకంగా కలిసాను తెలిపారు. నాతో పాటు పార్లమెంట్‌లో ఎంపీగా కలిసి పనిచేసిన వ్యక్తి అన్నారు. ఇంచార్జీగా వచ్చిన తరువాత మొదటి సారి కలిశానన్నారు. జిల్లాల వారీగా ఇంచార్జిలు, పార్టీ నిర్మాణం పై చర్చ జరిగింది అన్నారు. స్థానిక ఎన్నికలు, సమీపిస్తున్న తరుణంలో పార్టీ ని ఇంకా బలోపేతం చేయడం, నన్ను కూడా యాక్టీవ్ రోల్ ప్లే చేయాలనీ కోరారనీ తెలిపారు.

# వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలి

## హెల్త్ కమిషనర్ విజయ్ కుమార్





మర్రిగూడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేయాలని హెల్త్ కమిషనర్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలో ఉన్న 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించారు. అక్కడున్న ఎక్రే్స మిషన్, ప్రారంభం కానీ ఆపరేషన్ థియేటర్ ని పరిశీలించారు. డయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ రోగుల స్థితిగతులను అక్కడున్న సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న రోగుల ఎమర్జెన్సీని దృష్టిలో ఉంచుకొని మెరుగైన వైద్యం కావాలని సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్ హెల్త్ కమిషనర్ విజయ్ కుమార్‌ని కోరారు. అనంతరం ఆక్సిజన్ కాన్సన్ట్రేషన్ రెండు మిషన్లను ఆయన ప్రారంభించారు. అనంతరం వైద్య సిబ్బందితో రివ్యూ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు ఎందుకు జరగలేదని వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. అక్కడున్న ప్రసూతి వార్డు ఖాళీగా ఉండడంతో వైద్య సిబ్బందిపై ఆయన అసహనం వ్యక్తం చేశారు. మూత్రశాలలను పరిశీలించారు. వచ్చే నెలలో 40 డెలివరీ అయ్యేలా చూడాలని వైద్య సిబ్బందిని ఆయన ఆదేశించారు ఆరోగ్యశ్రీ విభాగం గురించి మాట్లాడారు. సిబ్బంది బయోమెట్రిక్ గురించి డాక్టర్లతో చర్చించారు. ప్రభుత్వాసుపత్రి సిబ్బంది పర్ఫామెన్స్ కొంచెం డల్ గా ఉందని ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని ఆయన సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్యాడర్ స్ట్రెంత్ కోసం ఫైల్ అప్రూవల్ పంపించినట్లు హెల్త్ కమిషనర్ తెలిపారు. కొందరు అల్లరి మూకలు తాగి ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి బెదిరింపులకు గురి చేస్తున్నారని వైద్య సిబ్బంది హెల్త్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాంటి అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకుంటామని డిసిహెచ్ మాతృ నాయక్, హెల్త్ కమిషనర్ విజయ్ కుమార్ వైద్య సిబ్బందికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ హెల్త్ హెడ్ డాక్టర్ మాతృనాయక్, సూపరింటెండెంట్ డాక్టర్ శంకర్ నాయక్, డాక్టర్ రుబీనా, డాక్టర్ అరుణతార, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రిని కలిసిన గురుకుల భవన యాజమాన్య సంఘం ప్రతినిధులు

*(మొదటిపేజీ తరువాయి)*

అందజేశారు. గత కొన్ని నెలల నుండి భవన అద్దె బకాయిలు చెల్లించడం లేదని, బీసీ గురుకులాలకు 8 నెలలు, ఎస్సీ గురుకులాలకు 9నెలలు, మైనార్టీ గురుకులాలకు 12 నెలలు కిరాయి రావలిసి ఉన్నదని. భవన యాజమాన్యం చాలా ఇబ్బంది పడుతున్నారని బ్యాంకు లోనులు కట్టలేక ఇతర సమస్యలతో చాలా బాధ పడటం జరుగుతుందని మంత్రికి విన్నవించినట్లు తెలిపారు. మంత్రి స్పందించి మే నెలలో మొత్తం బకాయిలు ఇప్పించనున్నట్లు హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా గురుకుల భవనం యాజమాన్యం సంఘం అధ్యక్షుడు చౌగోని సత్యం గౌడ్, నాయకులు ఆదిత్య సామ్రాట్, లాలయ్య గౌడ్, అబిలాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 28న చలో కలెక్టరేట్

## ప్రజా సమస్యలపై సిపిఎం పాదయాత్ర – మహాధర్నా



మోత్కూర్, మేజర్‌న్యూస్ : జిల్లాలో నెలకొన్న ప్రజా సమస్యల సాధనకై జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయం నుండి పాదయాత్ర చేస్తూ ఈనెల 28న కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించే మహాధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని రాగిబావి గ్రామంలో ధర్నాకు సంబందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకు సాగు నీరందించే బస్వాపురం, గంధమల్ల రిజర్వాయర్ ప్రాజెక్ట్ లు దశాబ్దాలు గడచిన పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం చేస్తున్నారని, పేదలకు విద్యా, వైద్యం, ఉపాధి కల్పించడంలో, పెరిగిన ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనాయని విమర్శించారు. గత కొన్నేళ్లుగా పెండింగ్ లో ఉన్న బునాదిగాని కాల్వ పనులు పూర్తి చేసి ఆత్మకూర్ (ఎం) మోత్కూర్, అడ్డగూడూరు మండలాలకు సాగు, త్రాగు నీరు అందించాలని సిపిఎం ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు నిర్వహించినట్లు, అడ్డగూడూర్ నుండి కలెక్టరేట్ వరకు బైకు ర్యాలీ కూడా నిర్వహించినట్లు తెలిపారు. ఫలితంగా నిధులు కేటాయించినట్లు ప్రభుత్వం ప్రకటన చేసినా,ఇప్పటికి పనులు ప్రారంభించలేదని అన్నారు. మోత్కూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల,30 పడకల ఆసుపత్రి, బస్సుడిపో, రెవిన్యూ డివిజన్ లాంటి అనేక ప్రజా డిమాండ్లు నేటికీ నెరవేరలేదని అన్నారు. స్థానిక కాశవాడలో రేషన్ షాపు ఏర్పాటు చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారని చెప్పారు. ప్రభుత్వాలు, పాలకులు మారిన హామీల అమలులో ఏలాంటి పురోగతి లేదని అన్నారు. మహాధర్నాలో పార్టీలకు అతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పానుగుల రమేష్, ఎన్నం వెంకట్ రెడ్డి, గనగాని అండాలు, పసునూరి రాములమ్మ, ఎన్నం కలమ్మ, మెండు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని శ్రీ చైతన్య పాఠశాలను మూసి వేయాలని

# విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా



మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్న శ్రీ చైతన్య పాఠశాలను మూసివేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు ఉప్పుల శాంతి కుమార్, బుర్రు అనిల్ కుమార్ మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ స్కూల్ పేరుతో మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో ఏర్పాటు చేసిన శ్రీ చైతన్య పాఠశాలకు కనీసం ప్రభుత్వ గుర్తింపు లేకుండా అకాడమిక్ ఇయర్ పూర్తి చేసిన అధికారులు చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని, చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమైనారని ఆరోపించారు. ఎంఈఓకు సమాచారం ఇచ్చిన కూడా ధర్నా దగ్గరికి రాకపోవడమే కాక, సిబ్బందిని పంపించి పైపైకి మాట్లాడినటువంటి పరిస్థితి కనపడుతుం దన్నారు. తక్షణమే శ్రీ చైతన్య స్కూల్ ను రద్దు చేయాలని ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఎంఈఓ, డీఈఓలకు విజ్ఞప్తి చేశారు. లేనియెడల ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి కూడా వెనకడుగు వేయమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు చిప్పలపల్లి చరణ్, జిల్లా రాకేష్, చందు పాల్గొన్నారు.

# యాగమూర్తులకు హారతిస్తున్న పూజారి



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో బుధవారం సుప్రభాతంతో కైంకర్యాలు మొదలై శయనోత్సవముతో ముగిశాయి. వార్షిక బ్రహ్మోత్సవాలు ముగియడంతో బుధవారం ఆర్జిత సేవలు పునః ప్రారంభం ఉదయం బాల భోగం స్వామి వారి అభిషేకము చేశారు. ఉదయం ఏడు గంటలకు దర్శనాలు ప్రారంభమై నాయి. ఉదయం నారసింహ హోమం, నిత్య కళ్యాణం ప్రధానాలయంలో నిర్వహించారు. అనంతరం 12 గంటలకు స్వామివారి నివేదన అనగా ఆరగింపు అనంతరం దర్శనాలు ప్రారంభం సాయంత్రం వేళ స్వామి అమ్మవారి జోడు సేవ రాత్రి 7 గంటల 30 నిమిషములకు స్వామివారి అమ్మవారికి సహస్రనామార్చన రాత్రి 8:15 నిమిషములకు దర్శనాలు ప్రారంభం రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన రాత్రి 9 గంటల 45 నిమిషములకు ద్వారబంధన.

# పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : కాశ్మీర్లో ఉగ్రదాడికి నిరసనగా బుధవారం పట్టణ కేంద్రంలో పాకిస్తాన్ ఉగ్రవాదుల దిష్టిబొమ్మ తగలబెట్టడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు కర్ర ప్రవీణ్ మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్లోని పాల్గంలోని బైసరిన్ వ్యాలీలో హిందూ టూరిస్టులపై ఉగ్రవాదులు కాల్పులు జరిపి 27 మందిని హత్య చేశారు. కేవలం మతం ఆధారంగా ఉగ్రవాదులు అమాయక హిందువులను హత్య చేయడం సిగ్గుచేటు ఇదొక పిరికిపందల చర్యగా అభి వర్ణించారు. ఎదురుగా ఎదుర్కునే దమ్ము లేక కాశ్మీర్లో అంతర్గత దాడులకు పాల్పడుతూ హిందువుల మృతికి కారణమైన వారిని ఉక్కు పాదంతోని చేయాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్టేట్ సెల్ కౌన్సిల్ నెంబర్ రచ్చ శ్రీనివాస్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, జెల్లా భానుచందర్, పట్టణ ఉపాధ్యక్షులు బంధారపు మల్లేష్, కార్యదర్శి దొమ్మాట ప్రభాకర్, మండల మాజీ అధ్యక్షులు గుంటుపల్లి సత్యం, బీజేవైఎం అధ్యక్షులు బోడ బుచ్చిబాబు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు మందోజి నరేష్, కిసాన్ మోర్చా అధ్యక్షులు సుడుగు రాజిరెడ్డి, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, చిత్తర్ల కృష్ణ, ఎరుకల చైతన్య, పలుగుల సురేష్, శివరాత్రి శ్రీశైలం, ఆకుల దేవేందర్, సుధ గాని శివ, బోమ్మ నరేష్, చిట్యాల ప్రవీణ్, భాను, కర్రే శ్యామ్, బేజుగం అభిషేక్, బొమ్మ సత్యనారాయణ, పల్లపు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభం

మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో నార్కెట్‌పల్లి రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన మనోహర్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ను బుధవారం జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు బండారు వేణు, దుపెల్లి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్



అధ్యక్షుడు గుండగోని రామచంద్రు,మార్కెట్ డైరెక్టర్ ఎం.డి.సమీర్,నాయకులు కారుపోతుల వెంకన్న, బయ్యని రాజు,కారుపోతుల శ్రీనివాస్, లెంకల వేణు, జినుకల కనకయ్య, మెంట నగేష్, బబ్బూరి రమేష్,ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, బందెల రవి తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును

# రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలి

## ఇంఛార్జీ తహసీల్దార్ భగత్



బీబీనగర్, మేజర్,న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన తెలంగాణ భూ భారతి చట్టం 2025పై అవగాహన సదస్సు శనివారం 26వ తేదీన ఉదయం 9.30కి మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించడం జరుగుతుందని ఇంజార్జీ తహసీల్దార్ భగత్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనికుమార్ రెడ్డి,జిల్లా కలెక్టర్ హనుమంతరావు,వివిధ శాఖల అధికారులు హాజరుకానున్నారు అని తెలిపారు.కావున భూ భారతి చట్టం రైతుల భూ సమస్యలకు సత్వర పరిష్కారం లభిస్తుందని,రైతుల మేలు కొసం ప్రజా పాలనలో చారిత్రక మార్పు కాబోతుందని,కాబట్టి మండలంలోని రైతులు అందరూ అధిక సంఖ్యలో అవగాహన సదస్సులో పాల్గొని భూ భారతి చట్టం నియమ నిబంధనలను,వాటిని అమలు పరిచే విధివిధానాలను తెలసుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని,ప్రతి రైతు అవగాహన సదస్సును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన శ్రీనివాస్



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః మండల పరిధిలోని లింగోజిగూడెం నందు గల చీకోటి విజయలక్ష్మీ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో గంట గణేష్ యాదవ్ బాలమ్మ వివాహా వేడుకల్లో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ ఉపాధ్యక్షులు చిలకల శ్రీనివాస్‌యాదవ్, గొర్లకాపరుల మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజుయాదవ్‌లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు నల్ల పర్వతాలుయాదవ్, మల్లిఖార్జున, ఆవుల యేసుయాదవ్, ఆవుల ఇస్తారియాదవ్, నాయకులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేత



చౌటుప్పల్,మేజర్‌న్యూస్ః బిజెపి చిన్నకొండూరు గ్రామశాఖ ఆధ్వర్యంలో ఇటీవల మృతి చెందిన చింతల నరేష్ కుటుంబానికి నాయకులు రూ.7100 లను అంద చేశారు. కార్యక్రమంలో గాదె రాజు, కొండూరు వికాష్, ముత్యాలుగౌడ్, దేవరకొండ కనకాచారి, బక్క యాదయ్య, ప్రసాదం, శ్రీహరి, బాతరాజు సైదులు, ఎరుకల స్వామిగౌడ్, నత్తి కృష్ణ, చింతపల్లి శివకేశవరెడ్డి, వీరవెల్లి బాలచారి, పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో రాష్ట్రస్తాయి 4వ ర్యాంకు సాధించిన వంశీ

## – అభినందించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



మిర్యాలగూడటౌన్, మేజర్‌న్యూస్ : పట్టణంలోని వాసవినగర్ ఎస్వీ మోడల్ హైస్కూల్ నందు నర్సరీ నుండి 10వ తరగతి వరకు చదివిని విద్యార్ధి కుమ్మరి వంశీ మంగళవారం ప్రకటించిన ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షా ఫలితాలలో 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 4వ ర్యాంకు సాధించడం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బుధవారం వంశీని సన్మానించి స్వీట్స్ తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వంశీ చదువులో రాణించాలని, విజయానికి సహకరించిన పాఠశాల బృందానికి, వంశీకి వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ ఓరుగంటి శ్యాంసుందర్ మాట్లాడుతూ ఎస్వీ మోడల్ హైస్కూల్లో చదువుకున్న విద్యార్థులు సాఫ్ట్‌వేర్,బ్యాంకు, పోస్టల్ డిపార్టుమెంట్ వంటి వివిధ రంగాలలో మంచి ఉద్యోగాలు సాధించి మంచిపేరు సంపాదించుకుంటున్నారని అన్నారు. కార్యక్రమంలో వాసవిక్లబ్ ఐపిసి మాశెట్టి శ్రీనివాస్, పాఠశాల డైరక్టర్ ఓరుగంటి విశాలక్ష్మీ, ఇంచార్జి నాగలక్ష్మీ పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు

మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః పట్టణంలోని హౌసింగ్ బోర్డు నందు గల ఎస్.పి ఫంక్షన్ హాల్ నందు పట్టణానికి చెందిన సీనియర్ ఆర్థో ఫిజిషియన్ డాక్టర్ వేజెండ శ్రీనివాస్ కుమార్తె వివాహానికి మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్‌రావు సతీసమేతంగా హజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

SSC ఒరిజినల్ మెమో పోయింది.

గరిడేపల్లి మండలం గానుగ బండ గ్రామానికి చెందిన మన్నెం నిఖిల్‌రెడ్డి S/O భూపాల్ రెడ్డి ఈ నెల ఏప్రిల్ 21వ తారీఖున గరిడేపల్లి నుండి మిర్యాలగూడ ఆర్టీసి బస్సులో ప్రయాణం చేస్తుండగా నా SSC మెమో మరియు చార్ట్ మెమో పోయింది. కావున దయచేసి ఎవరికైన దొరికిన యెడల నా యొక్క సెల్: 8639550305 కి ఫోన్ చెయగలరని కోరుతున్నాము.



అడ్రస్
మన్నెం నిఖిల్‌రెడ్డి S/O భూపాల్‌రెడ్డి
గానుగబండ గ్రామం , సూర్యాపేట జిల్లా.
సెల్ నెం. 8639550305

# ప్రగతి పథంలో డిండి ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ

**1981 సం॥రంలో డిండిలో 3 ట్రేడ్లతో ప్రారంభం**

**ఎంతో మంది విద్యార్థులకు దారి చూపించిన సంస్థ**

**60 సీట్లతో ప్రారంభమై నేడు 388 సీట్లతో**

**3 ట్రేడులతో ప్రారంబమై నేడు 12 ట్రేడ్‌లకు చేరిక**

**4 కొట్లతో నూతన భవనం ప్రారంభానికి సిద్ధమైంది**

**అన్ని అదునాతన వసతులతో ఏసి తరగతి గదులు**

**సద్వినియెగం చేసుకోవాలంటున్న ప్రిన్సిపాల్ రాదాకృష్ణ**










డిండి, మేజర్‌న్యూస్ : పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినీ విద్యార్థులు త్వరితగతిన ఉపాది కొసం ఏ ట్రేడ్‌లను ,ఏ రంగంలో వెల్లాలో ఆలోచించే పరిస్తితులు నేడు వున్నాయని అందరం అంగికరించక తప్పని సరిసితి, ఆర్ధికంగా ముందంజలో వున్న విద్యార్ధులు పై చదువులకు వెల్లితే జీవనోపాదికోసం చదివే విద్యార్ధులు త్వరగా జీవానోపాది సంపాదించాలని చూస్తారు. అందుకు ప్రభుత్వ పారిశ్రామిక శిక్షనా సంస్త(ఐటిఐ)లు ముందంజలో వుంటాయని అందులో ఎంతో మంది శిక్షణ పోంది జీవానోపాది సాందించారనటంలో ఏలాంటి సందేహం లేదు. ఇక విషయానికి వస్తే... 1981 సం॥రంలో డిండి లో ప్రభుత్వ పారిశ్రామి ఉపాది కల్పణ సంస్త మూడు ట్రేడ్‌లు 60 మంది విద్యార్ధులతో ప్రారబంమైంది. ఎన్నో వడిదోడుకులు ఎదురుకుంటు తన ఉనికిని కొలుపోతుందో..? అన్నంతగా ఇబ్బందులు ఎదురుకొన్నామని అందులో 14 సం॥రాలుగా పనిచేస్తున్న సహాయ శిక్షణాదికారి రామావత్ శ్రీనివాస్ అంటారు. బుదవారం సంస్తను సందర్శించిన మేజర్‌న్యూస్ తో ఆ సంస్త ప్రిన్సిపాల్ వీరవల్లి రాధాకృష్ణ మాట్లాడుతు, గత సం॥రం వరకు 6 ట్రేడ్‌లతో వున్న సంస్త నేడు 12 ట్రేడ్‌లకు చేరిందని ఈ సం॥రం 6 కొత్త ట్రేడ్‌లు వచ్చాయని తెలిపారు. మొత్తం 12 ట్రేడ్‌లకుగాను 388 సీట్లు కలవని కాని, నేడు 291 మంది విద్యార్ధులున్నారని తెలిపారు. ఆయా ట్రేడ్‌లవారిగా 97 సీట్లు ఖాలిగా వున్నాయని , వచ్చే సం॥రం పూర్తిగా నిండుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సరిపడ సిబ్బంది వున్నారని , ప్రిన్సిపాల టెక్నికల్ అదికారి, మరియు 8 మంది బోదకులు వున్నారని అన్నారు. ఈ సంసలో చదవి ఎంతో మంది ప్రభుత్వ, ప్రవేటు రంఘంలో ఉపాది పోందుతున్నారని , కొందరు మంచి పోజీషన్‌లో ప్రభుత్వ రంగ సంస్తలో పనిచేయడం గర్వంగా వుందని అన్నారు. గతంలో ఎలక్ట్రీషన్, పిట్టర్, డి.సి. సివిల్, కొపా, వెల్డర్ ట్రేడ్లు వుండేవని, కొత్తగా మరో ఆరు ట్రేడ్లు వచ్చాయని పదవ తరగతి అర్హతపై వున్నయని, మైనిపాక్షరింగ్‌ప్రాసేస్‌కంట్రోల్ అండ్ అటో మేషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్ డిజిటల్ తయారి, ఆర్టిసీయమ్ యూసింగ్ అడ్వైజ్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనీర్, లడ్వాన్స్‌డ్ సిఎన్‌సి మేఖానిక్ టేక్షిషియన్, మేఖానిక్ ఎలక్ట్రిక్ వెకిల్ మేకానిజం తదితర ట్రేడ్‌లు వచ్చాయని వాటితో విద్యార్ధులకు ఉజ్వల భవిషత్ కలదని అందరు సద్వియెగం చేసుకొవాలని అన్నారు. 4 కొట్టతో కొత్తగా నిర్మించిన నూతన భనం అందులో కొట్ల రుపాయలతో అన్నిరకాల పరికరాలు మిషన్స్ బిగించబడినాయి. ఎలక్ట్రిక్ వాహానాలు, కార్లు, ఆటోలు తదితర వాటిని రిపేర్ చేసే విదనాలు నేర్పుతారని, అందు వల్లా ఈ ప్రాంత విద్యార్థినీ విద్యార్ధుల ప్రభుత్వం కల్పించిన సదావాకాశాన్ని వినియోగించుకొవాలని తమ తమ భవిశత్తును తీర్చి దిద్దుకొవాలని కొరారు. దానికి తోడుగా ఈ మద్యన కేంద్ర ప్రభుత్వం పి.ఎమ్ విశ్వకర్మ పేరుతో కొత్తగా శిక్షనా కార్యక్రమం చేపట్టి ఈ సంస్తల ద్వారనే శిక్షణ ఇవ్వడం జర్గుతుందని సర్టిపికేట్స్ , ఇతర అంశాలు నేరుగా ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వార చేస్తుందని శిక్షణ మాత్రం మా వద్ద వుంటుందని , కొందరికి వడ్రంగి, కంసాలి వృత్తిలో శిక్షణ ఇవ్వడం జర్గిందని తెలిపారు. ఏది ఎమైన ప్రభుత్వం ఎంతో ముందు చూపుతో అవసరమైన వాటిని ఈ సంస్తల ద్వార ముందుకు తీసుకు రావడం ఆనందం. విద్యాలయాలు, ఇతర స్వచ్ఛంద సంస్తలు వీటిని అందరికి చేరేల చర్యలు తీసుకుని ఇంకా ముందుకు తీసకుపోవలసిన అవసరం ఎంతో వుందన్నది నిజం.



**ప్రిన్సిల్ వీరవల్లి రాదాకృష్ణ ;** ఈ ప్రాంత విద్యార్ధులు సంస్తలో చేరి తమ బివిశత్తును చక్కదిద్దుకోవాలని, ప్రభుత్వం అన్ని వసతులతో పాటు, విద్యార్ధులకు కావల్సిన మిషనరీలు, పరికరాలు, ఎసి తరగతి గదులు ఎర్పాటు చేసిందని, చక్కగా చదువుకుని ఉద్యోగ అవకాశాలు పోందాలని కోరారు.



**సీనియర్ సహాయ శిక్షణాదికారి శ్రీనివాస్ :** దాదాపుగా 14 సం॥రా ల నుండి ఇదే సంస్తలో ఇక్కడే పనిచేస్తున్నాని ఎంతో మంది విద్యార్ధులను తయారుచేశానని వారిని కల్సినప్పుడు వారు చేస్తున్న ఉద్యోగాలను తెల్సుకున్నప్పుడు గర్వంగా వుంటుందని అన్నారు. ప్రస్తుతం అంతకన్న మేర్గేన ట్రేడులు మన ఐటిఐ లో అందుబాటులో వున్నాయని ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఉపాది పోందే ఆవకాశాలు మేండుగా వున్నందున ఈ దిశగా విద్యార్ధులు ఆలోచించి ఐటిఐలో చేరాలని ప్రభుత్వం కల్పిస్తున ఆవకశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ఆచార్య జయశంకర్ బడిబాట




మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని ఊకొండి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం బుదవారం మీ డబ్బులు మీ దగ్గరే మీ పిల్లల భవిష్యత్తు మా దగ్గర' అంటూ ప్రభుత్వ ఉపాధ్యాయులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఆచార్య జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పాఠశాల పునః ప్రారంభానికి ముందే ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే ఎన్నివిధాలుగా ప్రయోజనం పొంద వచ్చోని వివరిస్తూ సర్కారు బడుల పట్ల తల్లిదండ్రులు ఆకర్షితులయ్యేలా ప్రైవేట్ పాఠశాలలపై మోజును తగ్గించేందుకు విస్తృత ప్రచారం నిర్వహించారు.గతానికి భిన్నంగా ఇంగ్లీష్ మీడియం విద్యాబోధన ఉంటుందని ప్రచారం చేస్తూ 'ప్రైవేట్ పాఠశాలల్లో చేరితే రూ.50 వేల నుంచి రూ.లక్షన్నర వరకు ఖర్చవుతుంది పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. ఉచిత పుస్తకాలు, ఏకరూప దుస్తులు, ఆరోగ్య పరీక్షలు. ఉదయం రాగి జావ, రుచికరమైన మధ్యాహ్న భోజనం, రీడింగ్ కార్నర్ల సౌకర్యం, డిజిటల్ తరగతి గదులు తదితర వాటిని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.రాధిక, ఉపాధ్యాయలు పిట్టల నాగరాజు, బొమ్మగాని యాదయ్య, పొట్లపల్లి రవీందర్, సేపూరి నరేష్, ఎర్ర స్నేహలత, బోయపల్లి కృష్ణయ్య, తీగల ఉప్పలయ్య పాల్గొన్నారు.

**మేళ్లచెర్వు :** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు పాఠశాల




హెచ్‌ఎం కె.వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటిం టి ప్రచారం నిర్వమించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం వలన కల్పించే వసతుల గురించి తెలియజేశారు.

## ఉద్యోగ విరమణ పొందిన సైదిరెడ్డికి సన్మానం



మేళ్లచెర్వు, మేజర్ న్యూస్ ః మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల నందు పనిచేయుచున్న ఉస్తేల సైదిరెడ్డి ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా పాఠశాల తరపున పాఠశాల హెచ్‌ఎం నరసయ్య, శృతి, మండల విద్యాధికారి వెంకట్‌రెడ్డి, పిఆర్టీయూ మేళ్లచెర్వుశాఖ అధ్యక్షులు నరసింహారెడ్డి,ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, భాస్కర్‌రెడ్డిలు శాలువాతో సన్మానించారు.

## హిందువులనే టార్గెట్ చేస్తున్న ఉగ్రవాదులారా ఖబర్దార్

### – చందా మహేందర్ గుప్తా




భువనగిరి, మేజర్ న్యూస్ : భారతీయ జనతా పార్టీ పట్టణ కమిటీ అధ్యక్షులు రత్నపురమ్ బలరా మ్ కాశ్మీర్లో పర్యాట కులపై జరిగిన ఉగ్రదాడికి నిర సనగా వినాయక చౌరస్తా వద్ద ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, పట్టణ అధ్యక్షులు రత్న పురం బలరాం మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవసారి అధికారంలోకి వచ్చాక ప్రశాంతంగా జీవిస్తున్న భారతదేశ ప్రజలపై కాశ్మీర్లో మరోసారి ఉగ్రవాదులు అమాయకులైనటువంటి హిందువులనే టార్గెట్ చేస్తూ పేరు అడిగిమరీ పాయింట్ బ్లాక్ రేంజ్లో కాల్చి చంపడం ఇది తీవ్రమైన రాక్షస చర్య అని ఈ సంఘటనకు కారకులు వారు ఎవరైనా సరే తీవ్ర మైన చర్యలకు గురికాక తప్పదని, ఇప్పటివరకు ఏదో ఒక రకంగా అభివృద్ధి జరుగుతుంటే మార్పు చెందుతారులే అని ఉండగా తీవ్రవాదానికి మతం లేదు అని మాట్లాడే సెక్యులర్ హిందువులు దేనితో పోలుస్తారు చెప్పాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్,సుర్వి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, కోళ్ల బిక్షపతి,' నీలం రమేష్, ఆకుతోట రామకృష్ణ, పట్నం కపిల్, ఉడుత భాస్కర్ 'నల్ల మాస వెంకటేష్, రత్నపురం శ్రీశైలంగార 'రాళ్ల బండి కృష్ణచారి, ఎదగాని సంతోష్న రసింహా రావు, రాము, సతీష్, కుమారస్వామి, బట్టు క్రాంతి,యంజాల మల్లికా,కోళ్ల పరమేష్, ప్రవీణ్, కానుకుంట్ల రమేష్,దాసరి స్వామి, కట్టకమోజు ఉషాకిరణ్, గీస కొండల్, కొల్లిచెలిమ మల్లికార్జున్, పెంట బోయిన నాగరాజు, రావుల సంతు, తుమ్మల నాగేష్, ఎరుపుల శివ, సన్నీ పాల్గొన్నారు.

# ఐకెపి కేంద్రాల్లో దాన్యం అమ్ముకొని గిట్టుబాటు ధర పొందాలి



తుర్కపల్లి, మేజర్‌న్యూస్ : దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆలేరు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంతో పాటు వీరారెడ్డిపల్లి, వాసాలమర్రి, నాగాయపల్లి, చిన్న లక్ష్మాపూర్, ముల్కలపల్లి గ్రామాల్లో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి ,వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీ బోరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీలు కానుగంటి శ్రీనివాస్ యాదవ్, మాజీ సర్పంచులు పడాల చంద్రం, సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య నాయకులు గోనే జహంగీర్, గోనె శోభ, శివరాత్రి జహంగీర్, ఓర్సు బిక్షపతి, సింగం శ్రీనివాస్ ,కొన్నే దుర్వాసులు, గోనె గణేష్, తూటి లచ్చయ్య, సీఈఓ లు నారా రమేష్ ,బొరెడ్డి జనార్దన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

## – జిల్లా సహకారాధికారి పాచ్య నాయక్

## – గూడపూరు మునుగోడు పాక్స్ కేంద్రాలను పరిశీలించిన డీఎస్ఓ



మునుగోడు, మేజర్‌న్యూస్ : ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలనీ జిల్లా సహకారాధికారి పాచ్య నాయక్ కొనుగోలు సిబ్బందికి సూచించారు.బుదవారం మండలంలోని గూడపూరు, మునుగోడు పాక్స్ కొనుగోలు కేంద్రాలను ఆయన ఆకస్మిక తనిఖి చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రాలలో ఎగుమతి, దిగుమతి రికార్డులను పరిశీలించారు.కొనుగోలు కేంద్రాలలో తప్పకుండా ఎండా కాలం దృష్ట్యా రైతులకు నీడ, నీళ్ల సదుపాయాలు కల్పించాలన్నారు. కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన ధాన్య ప్రభుత్వం నిబంధన ప్రకారం 17% తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఎగుమతి చేయించాలన్నారు. రైతులు ఆన్లైన్ లో వరి ధాన్యం దిగుమతి అవుతుందా లేదో పరిశీలించుకోవాలని సూచించారు. అందుకు వ్యవసాయ అధికారులు కూడా రైతులకు సహకరించాలని కోరారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ వహీద్,పాక్స్ సీఈఓ పాలకూరి సుఖేందర్, సిబ్బంది నన్నూరి అశోక్ రెడ్డి, దుబ్బ పురుషోత్తం, సోమగోని సైదులు, అనిల్ ఉన్నారు.

# పేదింట్లో మెరిసిన సరస్వతి పుత్రుడు

చిట్యాల, మేజర్‌న్యూస్ : ఇంటర్ ప్రథమ సంవత్సర ఫలితాలలో పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన విద్యార్థి 467 మార్కులతో ప్రతిభ కనబరిచాడు. చిట్యాలకు చెందిన పువ్వటి వెంకటేశ్వర్లు, జ్యోతిల కుమారుడు సాయిప్రతాప్ ఇంటర్




నల్లగొండ మండలం చర్లపల్లిలోని ఎస్ఆర్ కళాశాలలో ఎంపీసి మొదటి సంవత్సరం చదువుతున్నాడు. మంగళవారం విడుదలైన ఫలితాల్లో సాయిప్రతాప్ 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి శభాష్ అనుపించుకున్నాడు. తండ్రి చిట్యాల మండలం వట్టిమర్తిలోని ఉదయ్ ఇండస్ట్రీస్‌లో గుమస్తాగా చేస్తుం డగా తల్లి చిట్యాలలోని భారత్ కిరాణంలో పనిచేస్తుంది. ఇద్దరు పనిచేస్తూ కుమా రుడు మంచిగా చదవాలని ప్రైవేట్ కళాశాలలో చదివిస్తున్నారు. 467 మార్కులు సాధించిన సాయిప్రతాప్‌ను తల్లిదండ్రులు, బంధువులు, స్థానికులు అభినందించారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ జిల్లా బ్యూరో





రబీ ధాన్యం కొనుగోలు సక్రమంగా నిర్వహణకు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. రైతులు, కొనుగోలుదారులు, మిల్లర్లు సమన్వయంతో పనిచేసి ధాన్యం కొనుగోలు వేగవంతం అయ్యేలా చూడాలని అన్నారు. బుధవారం ఆమె నల్గొండ మండలం గట్టు కింది అన్నారం లో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు .ఈ కేంద్రంలో సుమారు 150 కుప్పలు ధాన్యం రాగా, ధాన్యం తక్షణమే కొనుగోలు వేగవంతం చేసి మిల్లులకు పంపించేందుకు చర్యలు తీసుకున్నారు. ఒకేసారి ధాన్యం కుప్పలన్నీ సరైన తేమశాతం కలిగి రావడం,అయితే తాలుతో రావడం,అదే సమయంలో ఎక్కువ లారీల అవసరాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ ధాన్యాన్ని వెంటనే మిల్లులకు పంపించేందుకు అక్కడినుండే మిల్లర్లు,లారీ కాంట్రాక్టర్ తో మాట్లాడి లారీలు ఏర్పాటు చేయించారు.తాలు విషయమై రైతులతో ఆమె మాట్లాడుతూ తాలు,తరుగు లేకుండా సరైన తేమ శాతం తో ధాన్యాన్ని తీసుకువచ్చి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని చెప్పారు. నాణ్యతా ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తక్షణమే కొనుగోలు చేసి మిల్లులకు పంపించడం జరుగుతుందని తెలిపారు .మిల్లర్లు ఎలాంటి ఆటంకాలు లేకుండా వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు డౌన్లోడ్ చేసుకోవాలని చెప్పారు. అప్పటికప్పుడే ఆమె సుమారు 30 లారీలను ఏర్పాటు చేయించి 60 కుప్పలు కొనుగోలు కేంద్రం నుండి పంపించే విధంగా చర్యలు తీసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ వెలుగుపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సైతం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని, అదేవిధంగా ధాన్యం కొనుగోలు కేంద్రంలో అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉండాలని, రైతులు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని తీసుకువచ్చే విధంగా రైతులకు కౌన్సిలింగ్ చేయాలని మిల్లర్లు, రైతులు, కొనుగోలుదారులు అందరు సమన్వయంతో పనిచేసి రబీ ధాన్యం కొనుగోలు చేయాలని చెప్పారు. నల్గొండ ఆర్డీవో వై.అశోక్ రెడ్డి, జిల్లా సహకార అధికారి పత్యానాయక్ ,జిల్లా పౌర సరఫరాల మేనేజర్ హరీష్, తదితరులు ఉన్నారు.

# ఘనంగా పిఎంశ్రీ ఎంపిపిఎ ఎస్ పాఠశాల వార్షికోత్సవం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మండలంలోని సోమారం గ్రామంలో పిఎం శ్రీ ఎంపిపిఎస్ పాఠశాల వార్షికోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన పిఎం శ్రీ ఎంపిపిఎస్ స్కీం వలన విద్యార్థులకు కావాల్సిన వసతి గృహాలు, కంప్యూటర్లు, క్రీడా వస్తువులు, అన్నిరకాల సదుపాయాలు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి సత్యనారాయణరెడ్డి,కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాసరావు, కృష్ణకుమారి, జడ్పిహెచ్ఎస్ హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగయ్య, జైహింద్, అంజయ్య, అనూష,ప్రదీప్ పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో ఉపాధ్యాయులు స్వచ్ఛంధంగా బడిబాట పట్టాలి

## – ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడటౌన్,మేజర్‌న్యూస్ః వేసవి సెలవుల్లోను ఉపాధ్యాయులు స్వచ్ఛంధంగా బడిబాట పట్టాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో వర్చువల్ జూమ్ మీటింగ్‌లో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం బడిబాట షెడ్యూల్ ఇవ్వనప్పటికి గత వారం రోజులుగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాలలో ఇంటింటికి తిరుగుతూ తల్లిద ండ్రులను ఒప్పించి నమోదు చేయిస్తున్నందున ఉపాధ్యాయులందరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అంగన్‌వాడిల నుండి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల జాబితా సేకరించి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం, ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఉన్నత పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులందరూ బాధ్యత వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వ కల్పిస్తున్న సదుపాయాలు, ఆధునిక వసతులు, డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్‌లను వివరించి నమోదు చేయించాలని పేర్కొన్నారు. నిరుపేద అట్టడుగు వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని, ఉపాధ్యాయులందరూ ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా స్వీకరించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని , ఉన్నత ప్రమాణాలతో విద్యను అందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారు చేయాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్ర మంలో మండల విద్యాధికారులు బాలాజీనాయక్, భూక్యా లక్ష్మణ్‌నాయక్, వరలక్ష్మి, వెంకటమ్మ పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః ఉపాధి హామీ పనులను ఉపాధి కూలీలతో పాటు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి కోరారు.బుధవారం మండల పరిధిలోని ఎల్బీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధిహామీ పనుల కింద చేపట్టిన రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏపీవో సురేష్,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిరంజీవి, సాముల వెంకటరెడ్డి, టీఏ వనజ, పంచాయతీ కార్యదర్శి శివ, ఫీల్డ్ అసిస్టెంట్ నాగమణి, పాల్గొన్నారు.

# పండ్ల వ్యాపారస్తుల ఆర్థికాభివృద్ధికి చేయుత



కోదాడ, మేజర్‌న్యూస్ : పండ్ల వ్యాపారస్తులు అందరూ ఐక్యంగా ఉంటూ పరస్పర సహకారంతో సంఘాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఆ సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షేక్ షమ్మీ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో సంఘ గౌరవ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ షేక్ బషీర్ తో కలిసి సంఘ సంక్షేమ నిధి నుండి సభ్యులకు వడ్డీ లేని రుణాలను అందజేసి మాట్లాడారు. పండ్ల వ్యాపారస్తులు అధిక వడ్డీలకు తీసుకొని ఆర్థికంగా నష్టపోకుండా సంఘం అందించే రుణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రుణాలను సకాలంలో చెల్లించి మరింత మందికి అవకాశం కల్పించే విధంగా సంఘ సభ్యులు అందరూ సహకరించి సంఘ అభివృద్ధిలో భాగస్వామ్యులు కావాలన్నారు. ఈ కార్యక్ర మంలో సెక్రటరీ ఇస్మాయిల్, కోశాధికారి సుభాని, జానీ, జిలాని, సలీమా, శేషు, నరసింహారావు, కరుణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్‌కు సన్మానం



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి భిక్షం గౌడ్‌ను బుధవారం స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, పిల్లల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల పాఠశాల వార్షికోత్సవ వేడుకలను జిల్లాలోనే కనివిని ఎరుగని రీతిలో వేడుకలను నిర్వహించి అందరికీ ఆదర్శప్రాయుడుగా నిలిచారని ఆయన సేవలను కొనియాడారు. ఇదే స్ఫూర్తితో అన్ని ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు నిర్వహించాలని ఆకాంక్షించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకర భిక్షం గౌడ్ వార్షికోత్సవ వేడుకలకు సహకరించిన మాజీ ప్రజాప్రతినిధులను, పూర్వ విద్యార్థులను, తల్లిదండ్రులను ఘనంగా శాలవాలతో సన్మానించి మేమేంటోలను అందజేసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, స్థానిక సర్పంచ్ మిర్యాల వెంకన్న, మునుగోడు గ్రామ పంచాయతీ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు పాలకూరి నరసింహ గౌడ్, మల్లికార్జున పారా బాయిల్డ్ మేనేజింగ్ డైరెక్టర్ కర్నాటి నారాయణ, పిఎస్ సిఎస్ డైరెక్టర్ ఉప్పునూతల రమేష్, ఈద శరత్ బాబు, పల్లెర్ల శ్రీకాంత్, పోలే రాజు ఉపాధ్యాయురాలు జయశ్రీ,అపర్ణ, నవ్య భవాని, లక్ష్మీప్రసన్న సవిత విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు

యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం బుధవారం కొండ పైన తెలంగాణ ఫైర్ డిపార్ట్మెంట్ ఆద్వర్యంలో ఫైర్ మాక్ డ్రిల్ నిర్వహించడం జరిగింది. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవస్లిన జాగ్రత్తలు, నివారణ చర్యల గురుంచి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెూం గార్డ్ సిబ్బంది, దేవస్థాన సిబ్బంది, ఫైర్ సిబ్బంది, ఎస్‌పిఎఫ్ ఆఫీసర్స్, సిబ్బంది, ఫైర్ ఆఫీసర్ బి.మధు సుధన్ రెడ్డి, ఎస్‌పిఎఫ్ ఇన్స్‌పెక్టర్ కె.శేషగిరి రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# భూములకు రక్షణ కవచముల ఉండేలా...

# భూ భారతి చట్టం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







*నల్గొండ జిల్లా బ్యూరో*

దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు విశ్వాసం కల్పించే విధంగా, వారి భూములకు రక్షణ కవచంలా ఉండేలా భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. భూ భారతి చట్టంపై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా బుధవారం నల్గొండ జిల్లా, నకరికల్ మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. గతంలో ఉన్న ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ధరణిస్థానంలో కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు మేధావులు, రైతు సంఘాలు, అందరితో చర్చించి గత చట్టంలోని లోపాలను సవరిస్తూ కొత్త చట్టం భూ భారతి ని తీసుకొచ్చిందన్నారు. ధరణి పార్ట్ బిలో సుమారు పది లక్షల దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. కొత్త చట్టంలో భూముల రికార్డుల బాధ్యత, భద్రత రెవెన్యూ శాఖ తీసుకుం దన్నారు. అలాగే రైతుల భూముల హక్కులను పరిరక్షిస్తుందని తెలిపారు. ప్రతి మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే భూమి ఉన్న ప్రతి రైతుకి భూ ధార్ కార్డును ప్రభుత్వ ఇవ్వనుందని,దీని ద్వారా ఏ సర్వే నెంబర్‌లో ఎంత భూమి ఉందో రైతుకు తెలుస్తుంది అన్నారు. ధరణి రాకముందు భూములన్నింటిని వీఆర్వో వ్యవస్థ నిర్వహించేదని, ధరణి వచ్చిన తర్వాత వీఆర్వో వ్యవస్థను ప్రభుత్వం తీసివేసిందని, ఇప్పుడు ప్రభుత్వం తిరిగి దానిని పునరుద్ధరించనుందన్నారు. ధరణిలో అప్పీల్ వ్యవస్థ లేదని,భూ భారతిలో కిందిస్థాయిలో ఎమ్మార్వో తప్పు చేస్తే సవరించే అవకాశం ఆర్డిఓకు ఉందని తెలిపారు. భూముల సర్వే కోసం లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ ఇచ్చి నియమించనుందని, దీని ద్వారా రైతుల భూములకు హద్దులు కల్పించే అవకాశం ఉందన్నారు. గతంలో ఉన్న చట్టానికి, ఇప్పటి చట్టానికి పోలికనే లేదని, రైతులకు ఎంతో మేలు కలిగించే భూ భారతి చట్టం నిజంగా రైతుల పాలిట చుట్టమని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ తెలంగాణలో భూ భారతి చట్టం రావడం శుభసూచకమని అన్నారు. ఈ చట్టం ద్వారా రైతులకు భూదార్ కార్డు ఇవ్వడం, రికార్డుల నిర్వహణ, సవరణ వంటివి శాశ్వతంగా ఉండిపోతుందన్నారు. అలాగే ఈ చట్టంలో అప్పీల్ పద్ధతి ఉందని, ఎక్కడైనా తప్పు జరిగితే సవరించే అవకాశం చట్టంలో ఉందని, గతంలో లాగా సివిల్ కోర్టుకు వెళ్లాల్సిన అవసరం లేదని అన్నారు. రికార్డులను సవరణలు చేసే అధికారం, ప్రతి సంవత్సరం రికార్డులను భద్రపరిచే అవకాశం భూభారతిలో ఉందని తెలిపారు. మ్యుటేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న 30 రోజుల్లో కాకపోతే ఆటోమేటిక్‌గా మ్యుటేషన్ అవుతుందన్నారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, నల్గొండ ఆర్డీవో వై. అశోక్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు, తదితరులు మాట్లాడారు. స్థానిక తహసిల్దార్ జమీరుద్దీన్ సమావేశానికి అధ్యక్షత వహిస్తూ భూ. భారతి ఇచ్చుటపై రైతులకు అవగాహన కల్పించారు. మాజీ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాలలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



భువనగిరి, మేజర్‌న్యూస్ : మంగళవారం వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాలలో యాదాద్రి భువనగిరి జిల్లా 2024-2025 విద్యాసంవత్సరము నకు గాను ఉత్తమ పలితాలు సాదించడంతో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శ్రీమతి సి.రమణిని జిల్లా కలెక్టర్ హనుమంతరావు శాలువా కప్పి సన్మానిస్తూ అభినందించారు. 2024-25 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్ మొదటి సంవత్సర ఫలితాలలో 6,208 విద్యార్థులకు గాను 3,634 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రంలో 14వ స్థానం పొందిందని, అలాగే రెండవ సంవత్సర ఫలితాలలో 5,530 విద్యార్థులకు గాను 3,756 మంది ఉత్తీర్ణత చెంది రాష్ట్రంలో 14వ స్థానం పొందిందని జిల్లా విద్యాశాఖ అధికారి రమణి కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ ఫలితాలు గత సంవత్సరము కంటే అత్యుత్తమం గా రావడం అభినందనీయమని అందుకు కృషి చేసిన విద్యాశాఖ అధికారులను పేరుపేరునా అభినందిస్తూ విద్యలో జిల్లాను రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపేందుకు నిరంతరం శ్రమించాలన్నారు.

# నాయి బ్రాహ్మణుల మధ్య వివాదం

## నూతనంగా విధులకు హాజరైన నాయి బ్రాహ్మణులు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట దేవస్థానం కళ్యాణకట్టలో పనిచేసే నాయి బ్రాహ్మణుల మధ్య నూతనంగా పనిచేసేందుకు వచ్చిన నాయి బ్రాహ్మణుల మధ్య బుధవారం వివాదం అయింది. ఈ సందర్భంగా పోలీసులు, ఆలయ అధికారులు వారిని అడ్డుకొని సముదాయించే ప్రయత్నం చేశారు. పెద్ద కొంతకాలంగా కొనసాగుతున్న నాయి బ్రాహ్మణుల తరఫున అధ్యక్షుడు రాచకొండ జానకిరామ్ మాట్లాడుతూ తాము ఎంతో కాలంగా కళ్యాణకట్టలో పనిచేస్తున్నామని తమకు లభించే వేతనం చాలా తక్కువ అని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో నూతనంగా కొత్తవారిని తీసుకోవడం వల్ల తమకు నష్టం వాటిల్లుతుందని తమకు న్యాయం జరిగిన తర్వాతనే కొత్తవారికి అవకాశం ఇవ్వాలని అన్నారు. అనంతరం నూతనంగా కళ్యాణకట్టలో పనిచేసేందుకు వచ్చిన నాయి బ్రాహ్మణుల తరఫున జంపాల రాజు మాట్లాడుతూ తాము నిబంధనలను ప్రకారమే కళ్యాణకట్టలో నియమితమైయ్యమని ఈ మేరకు ఆలయ అధికారులు అనుమతి ఇచ్చారని అన్నారు. యాదగిరిగుట్ట ఆలయ అభివృద్ధిలో భాగంగా తాము ఎంతో నష్టపోయామని కళ్యాణకట్టలో తమను తీసుకొని న్యాయం చేయాలని కొంతకాలంగా పోరాటం చేస్తున్నామని చివరగా తమ పోరాటానికి ఫలితం లభించిందని అన్నారు.

